అరుణ రేఖలు

[గేయాలు]

*

శ్రీ తెన్నేటి సూరి

*

మహోదయ ప్రచురణలు
మచిలీపట్టణము ౦-౫-౦

[illegible]
రచయిత్రి

ప్రథమ ముద్రణ : 1 4
ప్రతులు : 1500

ప్రతులకు

రాధేశ్యామ్ ఏజన్సీస్

సోల్ ఏజంట్సు, మహోదయ ప్రచురణలు

గవర్నరుపేట - బెజవాడ

మూల్యం: ~~10~~ అణాలు



మానవసంస్కరోద్ధర్త 'మహాత్మ గాంధీ' పైన

గౌరవప్రపత్తితో [illegible] —



రేఖలు

అరుణరేఖ

తరుణారుణ కిర్ణా
తరళ రేఖను నేను.
తొలిసంజ పొద్దులో
వెలుగు లందించాను... త.

అంధకారముచీల్చి
అవతరించాను.
శిఖిరేఖనై దిశల
జేవురించాను... త.

చిమ్మచీకటిదారుల
చీల్చివేశాను,
వంచులేక్కే నెపలి,
దాడిచేశాను... త.

వ్యాతచిత్రెల్లారగ
బ్రతుకజేశాను,
చైతన్యమూర్తినై
జీవమిచ్చాను... త.

విప్లవోజ్జ్వల తరళ
వీరగీతికను—
విశ్వకార్మికుల ప్రా
ణోచ్ఛ్వాస మేను... త.

ప్రాశిఖరి విప్లవ
ప్రశిఖలు రేకెత్తించి,
అండనై, చండగతి,
ముందడుగు వేశాను... త.

విచ్ఛృఖలమూని, నే
వీరసేనానినై,
అరులపై దూకించి,
శిరసుల్లుగోశాను... త.

మానవ స్వాతంత్ర్య
'మాగ్నకార్టా' పైన
రక్తాక్షరములతో
వ్రాలుచేసేశాను... త.

మాతృగీతి

తల్లిరానేవచ్చె, తడవాయె రారండు!
చల్లగా మన తెనుగుతల్లి రానేవచ్చె—
ప్రణమిల్లి జయగీతి పాడండి మృదురీతి,
ముక్కోటి తెలుగుల్లు మొఱయండి జయగీతి... త.

కనుమలో నీలాలు కరిగి ఒలికెనో యేమొ,
తల్లిజడ, త్రాచులా, కళ్లల్లో మెసిలింది,
కృష్ణవేణీరుచులె నిజమూ, క్రేపులా
క్రేళ్లురుకు కటిపైన సతమూ... త.

గోదావరీవారి కులుకులవిగోరా!
తెలుగుమల్లెల పొగరు వెలుగు లవిగోరా!
హోషుగా, ఊగుతూ, నీటుజూపేనూ,
దేవికంఠాన కత్తెరదండయేను... త.

పసరుపైరులలోన మిసమిసలు చూడరా!
పచ్చలద్దిన తెలుగు పట్టుచీరేమోను;
పంటపొలములపైని పసిడిజిలుగదుగోను,
బంగారు, జలతారు, పైటచెరగేమోను... త.

తెలుగుపాటలలోని తీపిపాటలివిగోను,
తల్లిపలుకల్లోని చల్లగా పిలిచింది;
అందాలు నగలలో, చిందులాడెను చూడు
నాగార్జునులచేతి నాజూకు పనుతేను... త.

జాజ్వల్యరోచిఃప్రభాజాల మదిగోను !
చండకిరణుడు దిశల మండెనదిగోనూ !!
స్వాతంత్ర్యభానుండు తోచెనదిగోనూ !
దేవికిరీటకోటీరమణియేను!!... త.

మెఱుగు నాగలిగోరు మేనసోకెనా యేమొ
సస్యలక్ష్మిని మేన జలదరించెను తల్లి;
మనభాగ్యములవెల్లి తల్లియేరా !
మనకోరికల కల్పవల్లియేరా!... త.

తల్లిహృదయములోతు తడువుకోరా,
తరళకాంతుల వసువు త్రవ్వుకోరా,
ఒకరియాచించేటి గతియేలరా?
పరుల పాదము బట్టు బ్రతుకేలరా...? త.

దేశదేశాలలో తేజరిల్లేవాడు,
తెలుగుతల్లికన్న దివ్యసంతానంబు.

మాతృగీతి

తల్లిప్రాణమువేళ తరలిరారండోయి !
తల్లికీదివి చిక్కు తెల్ల తెలుపండోయి !—
అకాశవీధిలో పతాకమువాయంగ,
ఆంధ్రరాష్ట్రపు కేతనం బెత్తి నిలువండి... త.

కులములని మతములని కూటికా ? గుడ్డకా ?
చిలిపి తగవులు రేపు పలుకులేలా ?—
ముళ్ళమాటలు మీరు మానండిరా,
అమ్మగుండెకోత పడతుందిరా... త.

అంటరాదని ఒకడు, అధికుడని మరియొకడు,
గొంతుల్లు కోసుకుంటారా!—
తల్లికందరు బిడ్డ లొకటేనురా!
తల్లివింటే ఖేద పడుతుందిరా !... త.

యుగయుగాలుగ వీరయోధులనె కన్నదిర,
తల్లిపరు వొకయింత తలచండిరా !—
పారతంత్ర్యపు బ్రతుకు బ్రతుకనేలా?—
స్వాతంత్ర్యయోధులై సాగండిరా !!!... త.

మహోదయం

౧

లెండోయి! లెండోయి! బ్రతికి లేవండోయి!
విగతప్రాణుల్లార! మృతశరీరములార!... లెం.

తెలిమించువాకల్లు,
మన ప్రాణరేఖల్లు,
ఏకమైన గగనాన
దూకివచ్చిన వవిగో!... లెం.

విశ్వశ్మశానంపు భస్మరాసుల్లార!
'గోరీ' లలోని కంకాళ శిథిలములార!... లెం.

పతితజీవనులార! బానిస ప్రజలార!
గతిలేక పడియున్న! కష్టజీవుల్లార!
మతిలేని జనులార! మృతశరీరములార!... లెం.

కటికచీకటిజేని కట్టడులలో జిక్కి—
కొసరు ప్రాణాలతో కుందు ఖైదీలార!
విశ్వకారాగార వీధిలో చెరవడ్డ,
విశ్వకార్మికులార! నిగళబద్ధుల్లార!... లెం.

తొలివెలుగు జిలుగుల్లు, మిలమిలల మింపుల్లు,
అమృతంపు వాకల్లు, నవప్రాణరేఖల్లు,
ఏకమై గగనాన దూకివచ్చిన పవిగా!... లెం.

గండుతొలివెలుగుల్లు
దండడిక కనువిచ్చి,
ఆకసము మెసిలింది,
ఆవులిస్తున్నాది... లెం.

అదె 'మహోదయ' వార్త విదితముగ ప్రచురింప,
గగనాన మా ఉషాతరుణి పరతెంచినది—
లెండోయి! లెండోయి! బ్రతికి లేవండోయి!
విగతప్రాణుల్లార! మృతశరీరములార!... లెం.

౨

ఏగుదెంచాడంట వేగుసరదారు,
తొలిదాడికే అరులు తోకముడిచారు—
ఏగుదెంచాడంట వేగుసరదారు,
చిమ్మచీకటి చెరలు వమ్ములైనాయి... ఏ.

చీకటుల లోకాన దూకివిప్లవగీతి,
దిగ్దిగంతాలతో తెలివి వెలుగులుదోచ... ఏ.

గగనంబు బ్రితికి, రెక్కవిదల్చి, సాచినది,
పురివిచ్చి కారిక యిరులెల్ల రాల్చినది... ఏ.

కరగినది వినువాక, తరగల్లుకదలాడె,
ప్లవలీల, అవలీల, ప్రాకినది రాయుంచ... ఏ.

మచ్చువీడిన కాజా విచ్చు తిమ్యానిగొంతుం
ప్రభాత కాహళార్భటి మిన్నుముట్టినది... ఏ.

కొమ్మ కొమ్మలలోన, కోనకోనలలోన,
'గమ్మ'మని జయగీతి ముమ్మరించింది,
తొలివెలుగు కత్తుల్ల చలన మొలసింది... ఏ.

చీకట్ల సరదార్లు తోకముడిచేశాక,
కొండగుహాలలో 'దూరి' గుబులుగుబులైనారు... ఏ.

3

కటిక-చీకటితెని, కట్టడుల కొడిగట్టి,
ఆరిపోయినయట్టి అన్నిప్రాణాలూ,
'రప్పు'మని యొక్కపరి రగులుకొన్నాయీ,
కీలలై జ్వాలల్లు మాలలైనాయి—
భయదగతి విప్లవ ప్రభలు రేగాయి,
చిమ్మచీకటి చెరలు వమ్ములైనాయి... భ.

పొడలి మూర్ఛిలిపోయి, సుడివడ్డ విశ్వంబు
ప్రాణాలు రేకెత్తి, బ్రతికి లేచింది,
ఝాంకళ్ళ ఘూర్ణిల్ల అంకెవేసింది... భో.

ఆకాశవివరంబు ఆవ్రులించింది,
ఒడలెల్ల విఱచుకొని జలదరించింది... భో.

ధర్మగోమాత తా తరలివచ్చింది,
బిరదవెల్వాడి మంది పాలుచేపింది—
సత్యవత్సము తల్లి కుత్సవముగాగ
చెంగుచెంగున దూకి చేరుకొన్నాది... భో.

౪

మిసమిస మించుల పసిడివిమానం,
మిన్నులపైగా నదిగోనోయ్ !
వింటను విడిచిన బాణంలాగా,
మింటను రివ్వున దూకిందోయ్ !

విభవోజ్జ్వలయై విమానమందున
ఉషాదేవి వచ్చేసిందోయ్ !
కట్టినపుట్టపు జిలుగు వెలుగులకు
లోకము తెలతెలవారిందోయ్ !

జగత్ప్రబోధక విప్లవగీతిక
చీకటిచీల్చుకు వచ్చింది—
విమానతలమున, విభవోజ్జ్వలయై,
వీరమూర్తిగా నిలిచింది.

అంబరతలమున, అమృతరేఖయై
చైతన్యాంశువు లొలసింది—
జీవరాసులకు ప్రాణగీతియై,
వినువీధిని తా మొలసింది.

"రక్షకలదు ప్రాణుల కెల్లారికి,
శిక్షకలదు దురితావళికి,
అక్షీణోజ్జ్వల కరసహస్రుడూ,
జగద్రక్షకుడు వస్తాడు!

బ్రతుకండోయీ! ప్రాణికోటులూ!
భయములువాసీ, బ్రతుకండీ!
చెతలను బాసీ, వీరగభీరత
గుండెలనింపుకు బ్రతకండి—

విపరీతంబు వివత్సరము పోయెను,
సంతోషంబున బ్రతుకండి—
దురితౌఘంబుల రూపుమాపగా
చండకరుడు వస్తున్నాడు. ”

౬

విప్లవారుణగీతి వినువీధి జ్వలియించి,
విశ్వపరిజాహృదయము మూగిపోయింది,
కడలిపొంగులు మింటికంటుకున్నాయి... వి.

పొంగిపొరలినకడలి, నింగిదాకా లేచి,
దుర్భరితరాజ్యంపు హద్దుమీరింది,—
ఉక్కుకోటలనెల్ల ఊపివైచింది... వి.

తరగలై,
కెరటాల సరుదులై,
ముంపుల్ల వరదలై,
భయదాల ప్రళయమై,
విలయాగతి,

ఉల్లోల కల్లోల పొర్లీల ఘూర్ణిల్లి
ఉగ్రగతి ముంచెత్తి, ఊగిపోయింది—
ఊపుఊపున జగము లూడిదొరలాయి,.. వి.

౨

తళుకులా, మిలమిలలా,
నిగనిగా, ధగధగా,
కెంపుల్లు కోనలో ముంపులైనాయి,
బంగారుకాంతుల్లు ప్రభలు రేగాయి,

దివ్యరత్నకిరీట దీప్తియదుగోను,
పసిడిమెఱుచాయల్ల భానుడదుగోను !
జ్ఞానభాస్కరు కంటిమెఱుపు లవిగోను !
మాంత్రినుల్లు, మాంత్రికుల్లు మండెనవిగోను—

ఉగ్రగతినై, ప్రొద్దు
శాగ్రమున వరతెంచి,
చండకరు డాలమున
పండిపోతున్నాడు !!!—

వేయిచేతులవాడె విక్రమించాడు,
రక్తకవచాలతో రాణువదుగోను !

౩

గిరికందరాలలో,
కరుల శిరములు నరికి,

నెత్తురుల ధారల్లె పారబోశారు,
జయలక్ష్మి పాదాలు తడిపివేశారు.
అంధకారవు తులువ
బందరంద తలపడిన,
కత్తుకోలు ముత్తాల నుత్తరించారు,
కత్తి మొనలతో పొడచి తలలువిసిరారు—
గుడగుడుచో చనగరాని,
గుబురు చింతలతోపు,
చీకట్ల నరదార్ల
శిరసులతో నిండినది—
అంధకారపు లోక మంతరించింది,
కళ్యాణలోకంబు కనులువిచ్చింది.

౯

పద్మబాంధవు రాక
పవనబాలలు సెప్ప,
లజ్జ రేకులువిచ్చి—
రాగిల్లె చెక్కిళ్లు—
ముగుద పద్మిని మేన మురిసింది అత్తరువు,
సొంపుల్ల హాసాలు కెంపులైనవి మోవి,
అంధకారపు లోక మంతరించింది,
కళ్యాణలోకంబు కనులువిచ్చింది.

౧౦

ఉదయభానుడు దివిని కదలివచ్చాడు!
విజ్ఞానభానుండు విప్లవించాడు—
ఎదల చింతలువీడి,
నిదురల్లు పోనాడి,
అమృతాంశువులలోని
కరుదెంచి బ్రతకండి!—
ప్రాభవోజ్జ్వలులౌచు లేవండి!
పారతంత్ర్యమువాసి బ్రతుకండి!!

కీలుగుఱ్ఱం

౧

కీలుగుఱ్ఱముపైన,
పోలీసు కాసుకోని,
ప్రాణాలు లేనట్టి
భగవంతుడొచ్చాడు—
        ఊరంత ఊరేగుతూ,
        ఉత్సవము సాగించుతూ—
కూలిమాటడగండిరా!
            అన్నాలు
చాలవని చెప్పండిరా!

౨

కంసుగుండెకు కూడ,
కనికరము కలదన్న,
మాయవేదాంతాల
మాటేనా సాగాలె,

జాలగిలబడి మొర్రోరా!
వినకుంటె,
చెవిటిమొద్దని వీడరా!
కాలిమా టుడగండిరా!
అన్నాలు
చాలవని చెప్పండిరా!

౩

కోటి చేతులుచాచి,
కోటి గొంతులుమొఱసి,
కంచుగుండెలు వగుల,
గగ్గోలుగాలేచి,
ముక్కోటి దేవతలు,
మూర్ఛిల్లి కంపిల్ల,
కాలిమాటుడగండిరా!
అన్నాలు
చాలవని చెప్పండిరా!

కన్నీటి కాలువ

ఆషాఢమాసంబు అడుగుపెట్టిందీ,
చిటపటా, చిటపటా, చినుకుసాగిందీ,
కప్పతల్లి లేచి, గబగబలు సేసు,
కాకమ్మ గూటిలో కళవళించిందీ... ఆం.

నల్లత్రాచులవెల్లి కొల్లలుగ లేచి,
పడగల్లు విప్పుకొని పర్వెత్తుచటుల,
చరచరా, యీ జలము సాగిపోతోంది,
గట్టుపట్టూ లేక, కదలిపోతోంది,
ఒడ్డులే ఒరసికొని ఒరిగిపోతోంది,
రెల్లుదుబ్బులమీద ప్రాకిపోతోంది—
ఇది భయంకర కాలము!—
ఈనిశీథమున,
కన్నీటి కాల్వలో
కాల్పెట్టునెవరు?...

*　　*　　*　　*

" దిక్కులేనిజాతి తెలుగుల్లజాతి,
దిక్కులేనివడుచు తెలుగుల్లవడుచు,

కన్నీటి కాల్వలో
కాలు పెట్టినది... ”

* * * * *

చినిగి చీకాకైన చిరుపేద పయటలో
పచ్చినెత్తురులాగు పారింది సెలయేరు—
కన్నీటి కాల్వలో,
కాలు పెట్టినది—

* * * * *

ముగుదవెన్నెలకొప్పు, ముడివీడి, దిగజారి,
నీలాలజాలులా నేలజాలుగ వాలె—
తిన్నగా తీయరాదా ?
మామాయి !
వెర్రిముడి... సి... చెలిగాదా ?

* * * * *

దిక్కులేనిజాతి తెలుగుల్లజాతి
దిక్కులేనివడుచు తెలుగుల్లవడుచు—
కన్నీటి కాల్వలో
కాలు పెట్టినది...
తరుణాన జగం చింత పిడి తెవాలు,
ఎవటికైనా నరకే, యౌవనమున నరకే—
కన్నీటి కాల్వలో
కాలు పెట్టినది...

ఆత్మసన్న్యాసం

ఆత్మసన్న్యాసములో
అస్పృశ్యదేవత నోయి !
మానస్పృశించినవాటన్నీ
పవిత్రాలోకాన్నిస్తా ... ఆ.

నాసన్న్యాస నాదేహం
పవిత్రోపనిషత్తు,
ఖని. నాద విశ్వాంచి
తలలు తెగనిలేదు ... ఆ.

సత్యవతులా ! గోత్ర,
నాకు చేస్తున్నారు—
పిచ్చుల్ల పిడుగుల్లా,
నచ్చిచేస్తున్నారు—
కన్న మాయకు తమ్ముడా !
మున్ముంగే,
కత్తినూరుదుర తమ్ముడా ... ఆ.

మానవతా గరిడీలు,
విడపోయినా భ్రమలు,

శత్రుశేషము, మిగుల
రాదంట, కీడంట—
కన్నుమూయకు తమ్ముడా!
మున్ముందే,
కత్తి నూయర తమ్ముడా... అ.

ఇంద్రజాలపు విద్య
ఎన్నొ క్రొత్తవి నేర్చి
మిత్రులా మనపైకి
ఎత్తి వస్తున్నాడు—
కన్నుమూయకు తమ్ముడా!
మున్ముందె
కత్తినూయర తమ్ముడా!

అణువణువు బ్రద్దలయి
ప్రళయమై పోతోంది;
అణువు దెబ్బకె పుడమి
అవటించేస్తోంది—
ఒంటిగా కలబడకుమోయీ!
నా వెంట
జంటగా కలిసిరావోయీ!... అ.

అస్త్రసన్యాసం

గగనాన బాంబర్స్
ఎదర బెబ్బులి 'టాంకు'—
అదిగో! 'ప్రళయం బాంబు'
వదె వినపతున్నాడు—
'రయ్యి'మని మనవైపు
రాన వచ్చేశాడు—
సహారకెంత్రో లేదురా!
తమ్ముడా!
మాదిక్కే వచ్చాడురా!

అస్త్రసన్యాసములు
అప్పుడే వటువోయి
నువ్వగడబినలాగు
చెప్పబోతున్నావు... అం.

క్విట్ ఇండియా!

తెల్లదొరా! కల్లదొరా!
మాయదారి మల్లదొరా!
ఇల్లువిడిచి దారిబట్టవోయ్!
తెల తెల్లవారె,
కొల్లగొట్టువేళ దాటెనోయ్!
ఓ! మాయదారి మల్లదొంగా!
ఇంటివారు మేలుకొన్నారోయ్!

౨

పెద్దమనిషి వంటివచ్చి,
బిడ్డలోకి చేరుకొన్ని,
గద్దెనెక్కి, కూరుచున్నావా?
తగవుల్లురేపి,
అన్నదమ్ముల చీలదీశావా?
తంపుల్లు పెట్టి,
తల్లిపిల్లల కెడముచేశావా?
ఓ! మాయదారి మల్లదొంగా!
ఇల్లువిడిచి దాటిబట్టవోయ్!

3

కల్లమాటు లెన్నొ చెప్పి,
నల్లవాన మింగలకుండా,
ఇల్లువల్లకాడు చేశావా?
ఓ! తెల్లవాడా!
చెల్లిబాల్ని చెరిచేశావా?... ఓం

4

అద్దాలతిరి మోలకాడ్,
పెద్దింటో నిద్దరోగా,
ఇల్లుచక్క బెట్టేసుకున్నావా?
ఓ! సాయమానీ మల్లుదొంగా!
ఇల్లుగల్లనేసి మొక్కానా?

5

ఓ! మాయదారి మల్లుదొంగా!
ఇల్లువిడిచి దాటబట్టవోయ్!
తెల తెల్లవారె,
కొల్లగొట్టు వేళదాటెనోయ్!
ఓ! మాయదారి మల్లుదొంగా!
ఇంటిదారిన పోనుకొన్నరోయ్!

వట్టి బియాలు

౧

ఈసాంఘికాచార ఘోరకారాగార
వాసివై, జగతిని, వాపోవగానేల?
బ్రహ్మాండ భాండంబు బద్దలైపోవుగతి
గంభీరరావముల గర్జించవోయి... ఈ.

గర్జించు, గర్జించు
గర్జించు, గర్జతో
గగనంబు
పెటపెటా,
ప్రిదులుగొన,
బ్రద్దలై,
ముక్కలై,
చెక్కలై,
ఊబుములై,
సుబువులై,

పిడుగులను
వడివానగా కురిసిపోతుంది—
దానితో యీ జగము దగ్ధమైపోతుంది—

— శ్రీ —

శోకలోకముతోటి పరిహాసములాయా!
గంభీరభావముల గర్జింపవోయి!... ఉషాం.

౧

[illegible] లేనివాయె!
[illegible] లేనివాయె!
[illegible] గర్జింపవోయి!
[illegible] బాలకోట్ల
బ్రతుకు [illegible]—

మైనాకమై లేచి, ఆకాశమును తాకి
దానితో నేలకూలిపోతుంది—
ప్రపంచమేలిన నిర్మాలినయనాల,
కళ్యాణలోకంబు కనువిచ్చుతుంది,
కనువిచ్చి, నిను జూచి
కనికరిస్తుంది—



పాడులోకముతోటి పనియేమిటోయీ !
గంభీరరావముల గర్జించుకోవోయీ !

ఆకాశమన నేమొయని గాబరాపడకు ;
ఆకాశమన వట్టి అవకాశమేనోయి !
వట్టిబయలే నిన్ను ముట్టడిస్తోంది,
వట్టిభయమే నిన్ను కట్టివేస్తోంది.

స్వర్గానికి రోడ్డు

"బ్రతుకంతా భారం, క్రూరం,
ప్రమాదాంతరం, ఘోరం,
పుట్టుకే మహాపాతకం,
కాచే ఎండ మేలనుకుంటూ,
నిరుత్సాహా పడబోకండోయ్!
నిస్పృహగా వాపోకండోయ్!!

[illegible] చూస్తూ నడవని,
నిరుత్సాహా కిరణులారా!
యుగయుగాల కాలంనుంచీ,
మానవత్వ మేం జేస్తోందోయ్?—

పాతాళపు లోతులనుంచీ,
జలగర్భం చీల్చుకువచ్చి,
భూ భాగపు పొలిమేరల్లో,
పర్వతాల పైగా నడిచీ,
ఆకాశపు టంచులదాకా,
స్వర్గానికి రోడ్డేస్తోందోయ్!

కంటకాలు కాల్చేస్తే,
అరణ్యాలు నాశనం చేస్తే,
నలుగడ రాళ్ళు బండల కొండలు
పలుగులతో పగులగొట్టేస్తే,
  యుగయుగాల మానవ కథనం
  స్వర్గానికి రోడ్డేస్తోందోయ్!

[illegible]
[illegible]
[illegible]
స్వర్గానికి జారేస్తే,
నరకంలో నీచుల తోస్తే
  పద్ధతులిక రద్దయిపోతాయ్—
  స్వర్గానికి రోడ్డేస్తున్నాం!

గొడ్డళ్ళతో కోనలు నరికీ,
పలుగులతో బండలు పొడిచీ,
అలసిన ఓ అన్నల్లారా!
కర్మవీర కార్మికులారా!
  ఇక నెంతో దూరం లేదోయ్!
  ఆకాశపు టంచదుకోవోయ్!

[illegible] !
[illegible] !
[illegible] !
[illegible] !

[illegible]
[illegible] ?
[illegible]
[illegible] సేస్తారా ?

[illegible]
[illegible] శాము !—
పిల్లపక్షులయి [illegible]
[illegible]
[illegible] బలి [illegible] శాము !—
కొండగుహాల [illegible]
మేఘాలు [illegible] వచ్చి,
'యుద్ధా' లని గర్జించేస్తూ,
[illegible] తెరచి,
'[illegible]' లంటూ,
[illegible]
జలధారలు చేసేశాము !—

త్యాగాలకు తెగదీశాము ?
భోగాలకు ఆశించామా ?
పోరాటాలకు భయపడ్డామా ?
యుగయుగాలు కష్టించామోయ్ !
ఇక నెంతో దూరం లేదోయ్ !
అనాసక్తి ఉండదుగానోయ్ !

సూర్యచంద్రుల ప్రభా రేఖల్ని
సామాన్యులకై తెచ్చాం—
హిమాలయ మున్న కొండలలాగా
కష్టజీవుల అద్భుతశక్తి
గండశిలలు కరిగించేసుకు
కర్మభూమి తొలుచుకువచ్చాం—
యుగయుగాలు కష్టించేసి
సౌజన్యాలు నిర్మించామోయ్ !
ఏనాటింకో స్వర్గాంగుళ్ళో,
దివ్యభూమి - ఉదయిస్తోందోయ్ !—

ఈ కాస్తను బద్ధకించితే
నరకంలో పడబడిపోతాం—

స్వర్గానికి ఓ ప్ర

ఉచ్ఛ్వాస బద్ధకించితే
యుగయుగాల కష్టం భస్మం—
కష్టానికి నిష్ఠురపడితే
అసలెందుకు మొదలెట్టారోయ్!
    కష్టకాలమంతా గడిచి
    ఉచ్ఛ్వాసలా వదిలేస్తామా?

పరవళ్లు

౧

వేటగాళ్లందరూ రండోయ్!

కోరస్

మాటున్న పులులున్నై చూడండి... వేట.

పొదలమాటున పులులు

పొంచి దాడి చేస్తు

కన్నెని పసిగట్టి మింగుతై!

చిన్నగా గుటకాయ స్వాహా!... వేట.

౨

పండుటాకుల గుబురు [illegible]

కల్లరంగుల గురుతు తెలుసుకొంటు

[illegible] మునిస్తూ

హాస్యాలు ఒలికిస్తూ

చిన్నెలు [illegible]

[illegible]

---

* మంత్రిత్రయం [illegible] ఇంగ్లండులో విమానమెక్కటం— [illegible] తిరిగి రావటం— రెండూ ఒకేమారు [illegible]!

౩

మువ్వల చిఱుసవ్వడి మ్రోఁగెనురా!
రేఖాపోంకల వారముఖాంకితరా!
కూర్పించు చిఱుసవ్వడి కర్ణ్యమైరా!
కూర్చిరిగి మా తెలిసి [illegible] రా!... మువ్వల

౪

విన్నవిన్నఁ బడక చక్కఁదనముఁ జూపెద్ద
విశ్వశ్రీ [illegible] !
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] ... [illegible]

౫

పోదపోదా గాలింది వెదకండిరా
అదనెఱిఁగి విచ్చెక్కఁ బెట్టండిరా!... పోదు

అరుణరేఖలు

అటుమాపి, ఇటుమాపి,
తుత్రిటిలా మానం జేసి,
విడదీసి, మామీద
బడి, దెబ్బతీస్తాయి—
ఒంటిగాపరవళ్లు మానండిరా!
జంటులంతా కలసి పోరండిరా ... వేటు

సిక్కువి

సిక్కువీని బ్రతికించుకోవాలిరా!
నీవు మనిషనిపించుకోవాలిరా!
బ్రతికియున్నన్నాళ్ళు పట్టు చేస్తావు నీవు.
బతకను చచ్చినవానికి అంజలిస్తున్నావు... సిక్కువీని.

కూడుగుడ్డా నీకు కానాలేనన్నాడు
తనమాట మరచి నీకొరకై వాపోయాడు... సిక్కువీని.

రచ్చకో నీమాట తెచ్చి వాదించాడు,
విశృంఖలమూని, నీశత్రువులచీల్చాడు... సిక్కువీని.

చండమార్తాండుడై ముందడుగువేశాడు,
'అండ నేనున్నాను రండిరా!' యన్నాడు... సిక్కువీని.

రణదుందుభిని ముందుచరచాడురా,
తొలిబాంబు విసిరింది వాడేనురా,
కలియబడ్డది మొదట వాడేనురా,
తొలికత్తి దూసింది వాడేనురా... సిక్కువీని.

‘అన్నమయ’ ని నీగోరకు అరకొరావురా!
కన్నతల్లై జాలిగొన్నావురా,
‘చిన్నికృష్ణుడ’ యనుచు పిలిచావురా – నిన్ను
పిన్న పెద్దలతోని కొల్చావురా ... నీకనిని.

క్రష్ణుని [illegible] [illegible] భజియించావురా,
[illegible] నీ [illegible] [illegible] ... నీకనిని.

గగనాన [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] పలికినావురా,
పాపాలు నశియించి [illegible] [illegible]
పవిత్ర [illegible] [illegible] ... నీకనిని.

మిలమిలా క్రోధాలు మెఱుపులా మెరిశావు,
‘నవమి’యని అంధకారపు తొక్క చీరాడు... నీకనిని.

అంధకారపు తొక్క చీరావురా—
కాళరాత్రిని నీవు కౌగిలించినావా,
కనికరించని [illegible] [illegible] విడచి
నాకేగాని ‘రమ్ము’ యని [illegible] ... స్వా

దెబ్బతిని పిచ్చెత్తి బొబ్బపెట్టిందిరా,
వ్రేళయుగతి లంఘించి విలయమై మూసింది
అగ్నిగుండాలలో ఆరక్తదిక్కులో
కవిమానవునిబట్టి కసిరి విసిరేసింది... నీకవిని.

నీకవిని బ్రతికించుకోవాలిరా!
నిన్ను మనిషనిపించుకోవాలిరా!
బ్రతికియున్నన్నాళ్లూ వద్దు చన్నులు నిదేశ్ర
అతడు చచ్చినవెనక అందలాలంటావు... నీ.

రాగరేఖ

౧

ప్రణయభాగ్యాలలో
ప్రసవమంజరులలో
పులకించు మమతేన
పవళించి,
పాలోని
పలికించు కిన్నెరను
పంచమస్థాయి నేనూ,—
అనిలాల
ఊటలో రాలిపడినాను—
కదలింపబోకునన్ను,
కొనగోట
మెదిలింపరాకునన్ను

౨

రంగులై, రంగులై
ఈ ప్రపంచావధికి
ప్రస్ఫోటినాదాల

పలికించుకోగలను
నా హృదయాంతరాళంలో—
కదలింపబోకు నన్ను,
కొనగోట
మెదిలింపరాకునన్ను.

౩

పాటపైపాటగా,
గీతిపైగీతిగా
రాగాలు తీసుకుంటూ—
గీతాలు పాడుతుంటే—
లోకాలు సొక్కిపోవా ?
స్వర్గాల
వేగాలు పొంగిపోవా ?—
కదలింపబోకు నన్ను,
కొనగోట
మెదిలింపరాకునన్ను.

౪

ప్రకృతి ముగ్ధ నను
[illegible]
[illegible]

[illegible]

కంపించి, కంపించి,
కంపించి, కంపించి,
కదలి నునుపవనాల
తీగలతో సాగిపోతూ—
అంబరాన్ని
శోభల
రాగవధువు
మేళవిస్తూ—
ఉషారాణి
రాగాల శోభల్లో
రాలి పుష్పాల్లాగా—
కదలించబోకు నన్ను,
కొనగోట
మండించక దాగ నన్ను.

తిండికావాలి

తిండికావాలోయి! తిండికావాలి!
మండేటి పేగులకు తిండికావాలి!
కడుపులో చిచ్చుల్లు మెసలుతున్నాయి!
చిచ్చుల్ల గుర్రాలు చిటులుతున్నాయి... తిం॥

గుండెలో రక్తాలు మసులుతున్నాయి,
ఉవ్వులై పేగుల్లు కమలుతున్నాయి,
గర్భాన ప్రేతభూతాలు కదులుతున్నాయి,
ఘోషిల్లి ఘూంకారాన ఘోషిల్లినాది... తిం॥

కడలిగర్భాలలో వలయాలు మెసిలి,
భుగభుగా బడబాగ్ని పొంగిపోతోంది... తిం॥

వెటకారి ధర్మాలు, వెట్టివేదాంతాలు,
పిచ్చినీతులు చెప్పి, నచ్చచెబుదామన్న
ఆకల్లు మానండిరా!
ఆకలౌతున్నాదిరా!

వైశ్వానరజ్వాల పిడిండదిశల
విప్లవోజ్వలకీల రేగింది విశల
ఆపలేరోయి ! ఇక ఆపలేరోయి !
మంత్రతంత్రాలతో మాపలేరోయి !... తెం.

వేవేల బిడ్డల్ల వేడిరక్తాలు,
కష్టమై కార్మికుల పచ్చిమాంసాలు,
కడుపుల్ల నింపుకొని, గద్దెపై, తెల్లగా
ప్రల్లదా లాడేటి బ్రహ్మరాక్షసులార !
నెత్తుళ్లు త్రాగేటి బూతుబాపమ్మల్లార !... తెం.

వినమోయి, వినమోయి, వినమోయి, వినము,
వెట్టిసిద్ధాంతాలు విని మోసపోము,
యుగయుగాలుగ రక్తమింకబోసినాము,
నిష్ఠురము పడినాము, భ్రష్టులైనాము,
మాటాడ్క-కథలల్లి మారిపోరాదు,
గొంతుల్లు కోశారు కొంపదీశారు ... తెం.

రక్తాలు, మాంసాలు రాల్చివేశాము,
బంగారు పంటల్లు పండించినాము,
తిండిదొంగల లంజదీపాలు వెలిగె,
మనుమాట కాదన్న మాటిపోయినది ... తెం

జనసమూహమ్ములారా! ఓ [illegible]లారా!
[illegible] ఒడిదొడుకులారా!
తమ్ముళ్లు దిగి మీరు తరలిపోండోయ్!
కరుణపూర్ణాత్మసిద్ధైన కలియుగదానము... ౩౦.

పక్షులు లేకపోవచ్చు, పాటలుండాలి,
'ఇంకెప్పుడు' శబ్దాల కల్పించలేము ;
జగమెల్ల 'వెలుగులు' చిమ్ముకోండోయ్!
జన్మక్షేత్రాలలో హాలాహలమా లేదు... ౩౧.

అన్నీ లేనప్పుడు ఆశలు లేవా,
పలుపిల్లలు లేని వసంతరాత్రి,
'ఇప్పుడు' గాలుల్లో వచ్చే గీతాలు,
వేవేల ఖడ్గాలు వినిపిస్తాయి.

నరబలి

పోతరాజుల్లారా! పోలేరు నూకాలమ్మ!
దాముల్లు మైసేట, గ్రామదేవతలారా!
దణ్ణాలు! దణ్ణాలు! తరలిపోండయ్యా!
దాసుళ్ళ దణ్ణాలు! తరలిపోండయ్యా!
కొలుపుల్ల నిప్పైన కొలుచుకో లేము,
జాతరలనిప్పైన జరుపుకో లేము.... పో.

కత్తులతో రక్తాలు తెప్పించ లేము,
పెద్దగా నరబలులు పెట్టుకో లేము,
నరజాతిగుండెలో నల్లరే లేదు,
కష్టజీవుల మీద కండ లేలేదు... పో.

౨

గుడ్డలిమి మామీద కోపగిస్తారా?
గోండ్రించి యుద్ధాలు కురిపించుతారా?
కొరడాలతో గొడ్డి కోయించుతారా?
పల్లెల్లో బాల బలిచేస్తారా?... పో.

3

బోనాల సోమారి పోతరాజయ్యా!
కోపాల శాపాల నావంటివాడా!
జాతరలన్నిటైన జరుపుకో లేమురా,
వరబలులు తేలేము, కల్లు తేలేము... పో.

మురళి

ఎదలోన మెత్తల్లా
నిదుర ముంచేస్తోంది,
నీ మురళి తీయాలించకోయా !
నరజాతి
కిది నిదురవేళ కాదోయా !

[illegible],
[illegible],
ఇది న[illegible] !
[illegible],
హోరుమలుపు తే గానం!... నీమురళి.

కొమ్ముబూరా ఏమిచేశావురా ? — వీరుడ.
పాంచజన్యము లెచటనున్నావురా ?
పదిదిశలు ఘూర్ణిల్లి దద్దరిల్లిపోవాలి,
శంఖారవము చేయరా !
విలయగతి,
సింహనాదము చేయరా !... నీమురళి.

ప్రపంచ విప్లవం

ఓ... ...
ఓ... ఓ... ఓ... ఓ...
ఓ... హాంహాం... హో...
ఓ హాంహాంహో... ఓ హోహో... హో
ఓ హోహోహో హో...
ధీరుల్లారా...! శూరుల్లారా!
యువకుల్లారా!... మేధావుల్లారా!
విప్లవకవుల్లారా!
రైతులారా! కార్మికులారా... ఓ...

ప్రపంచవిప్లవ శంఖారావం
వీరుల్లారా! వినరండీ
విజయ[illegible] [illegible] [illegible]
కార్మికులారా! కదలండీ... ప్ర

ప్రజావిప్లవపు [illegible]రావం
మానవుల్లారా! వినరండీ
బానిసజాతుల స్వాతంత్ర్యసమరం
[illegible] [illegible]... ప్ర

మానవజాతికి అభ్యుదయయుద్ధ
యోధుల్లారా! నడవండి.
నరనారీజన విప్లవగీతం
వీరమూర్తులై పాడండి... ప్రి.

కసాయిశక్తుల తుపాకిగుండ్లకు
ఎదురై గుండెల నొడ్డండి—
ప్రళయం బాంబుల విలయా లవిగో!
వీరయోధులై నిలువండి!... ప్రి.

చీకటిలోకపు ఆఖరుయుద్ధం
జేత్రుల్లారా! నడువండి
కార్మికజనములారా, కష్టజీవులారా,
బానిసజాతులు, ప్రియతమండీ... ప్రి.

మహోదయం... శుభోదయం
జగజ్జనాళికి సుభోదయం
కష్టజీవులకు,
కార్మికజనులకు,
మహోదయం - నవ - యుగోదయం... ప్రి.